**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, ఏప్రిల్ 9, 2026 పేజీలు: 6


# సంస్థాగత నిర్మాణంపై నజర్..








**నిజామాబాద్, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఆ పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కమిటీలపై దృష్టి సారించింది. బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు పీసీసీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రతీ పోలింగ్‌బూత్‌కు ప్రత్యేక ఏజెంట్లను ఎంపిక చేస్తూనే అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టీపీసీసీ కోఆర్డినేటర్లను నియమించింది. క్షేత్ర స్థాయిలో క్యాడర్‌ను మరింత క్రియాశీలం చేయడంపై దృష్టి సారించింది. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పార్టీ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా బూత్ స్థాయి కమిటీలను నియమిస్తోంది. జిల్లాలో ఉన్న పలువురు సీనియర్లను ఇతర జిల్లాల ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగిస్తూ ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

**కీలకంగా బీఎల్‌ఏలు..**

రాబోయే ఎన్నికల్లో బూత్ లెవల్ ఏజెంట్లు కీలకంగా వ్యవహరించేలా అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు కమిటీలు వేయాల్సి ఉంది. ప్రతీ బూత్‌కు 10 నుంచి 15 మంది యాక్టివ్ టీంతో బూత్ లెవల్ ఏజెంట్లను ఎంపిక చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది.

# తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

**కామారెడ్డి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంక్షేమం దిశగా ఒక కీలక నిర్ణయం వెలువడింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు మరింత భరోసా కల్పిస్తూ కొత్త బీమా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.





# తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు.

## కేంద్రం కీలక ప్రకటన

**కామారెడ్డి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్‌పోర్టుకు రాబోయే మూడు నెలల్లో శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# సంస్థాగత నిర్మాణంపై నజర్

ఎంపికైన బీఎల్ఏలు ఓటరు లిస్ట్ పరిశీలన, డోర్ టు డోర్ ప్రచారం చేసేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రతీ బూత్‌ను లక్ష్యంగా చేసుకొని పనిచేస్తోంది. స్థానికంగా ప్రభావం ఉన్న యువకులు, సీనియర్ కార్యకర్తలను ఎంపిక చేసి ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంచేలా బాధ్యతలు అప్పగించనున్నారు. ఓటరు జాబితాలో లోపాల గుర్తింపు, సరిద్దే పనులను అప్పగించనున్నారు.

బూత్ గెలిస్తేనే సీటు గెలుస్తాం..

బూత్ గెలిస్తేనే సీటు గెలుస్తాం అనే నినాదంతో ముందుకెళ్లాలన్న అధిష్టానం సూచనల మేరకు అసెంబ్లీ టీపీసీసీ కోఆర్డినేటర్లు కేడర్‌కు మార్గనిర్దేశనం చేయనున్నారు. బీఎల్ఏలు ప్రభుత్వ పథకాలు, పార్టీ హామీలపై అవగాహన, అసంతృప్త వర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు కేడర్‌కు సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల కోసం పోటీ పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కాగా క్షేత్రస్థాయిలో కమిటీలన్నింటినీ పటిష్ట పరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్రంలో ప్రతిపక్షాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నేతలు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రణాళిక రూపొందిస్తున్నారు. లోక్‌సభతో పాటు శాసనసభ నియోజకవర్గ స్థానాల పెంపునకు ఆమోదం లభించే అవకాశమున్న దృష్ట్యా ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులను మెరుగుపరిచేందుకు టీపీసీసీ కో ఆర్డినేటర్లను నియమించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

# పోరాట ఆదియోధుడు రాంజీగోండ్

## - ఏప్రిల్ 09 రాంజీ గోండ్ వర్ధంతి
## - గుమ్మడి లక్ష్మీనారాయణ



**రామారెడ్డి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**

భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం అంటేనే సహజంగా స్ఫురించేది 1857 సిపాయిల తిరుగుబాటు. మధ్య భారతదేశంలో గోండ్వానా ప్రాంతంలో భాగమైన ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల (గోండుల) నాయకత్వంలోని రాంజీగోండు అధ్వర్యంలో 'రోహిల్లా తిరుగుబాటు' (1838 - 60), కుమరంభీమ్ చేసిన 'జోడేఘాట్ తిరుగుబాటు' (1938 - 40) దేశంలో ఆదివాసీ తొలి చారిత్రక పోరాటాలుగా నిలిచాయి. రాంజీగోండు స్మరణకు ఆనవాళ్ళు కూడా లేకపోవడం పాలకుల వివక్షకు దర్పణం. మధ్య భారతంలోని మహారాష్ట్ర, ఒడిషా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసించే అనేకమంది గిరిజన తెగలలో ప్రధానమైనది గోండు. మధ్యప్రదేశ్ నివసించే గోండులలో మురియాగోండ్, మారియా గోండు ఉపతెగలు కాగా, మహారాష్ట్ర, ఆంధ్ర, ఒడిషాల్లో రాజ్ గోండ్, దుర్వగోండ్ ఉపతెగలుగా ఉన్నాయి. వీరినే 'కోయతోర్'గా కూడా పిలుస్తారు.

**రాజులుగా ఉంటూనే**

గోండుల పరిపాలన క్రీ.శ. 1240 - 1750 వరకు సుమారు 5 శతాబ్దాలు సాగింది. గోండ్వానా రాజ్యాన్ని భీం బలాల్ సింగ్ వార్ధా నది పక్కన ఉన్న సిర్పూర్ (టీ)ను రాజధానిగా చేసుకొని పాలించాడు. తర్వాత అతని వారసులుగా బలాల్ సంగ్, హెర్సింగ్, తల్వర్ సింగ్, కేర్ సింగ్, రాంసింగ్, సూర్జా బలాల్ సింగ్ గోండ్వానా రాజులుగా పరిపాలన సాగించారు. సూర్జా బలాల్ సింగ్ ఢిల్లీ సుల్తానుల సైన్యంతో యుద్ధంచేసి విజయం సాధించారు. సుల్తానులు గోండ్వానాలోని దక్షిణ మండల ప్రాంతాన్ని 'షేర్ 'షా' బిరుదును గోండుల తొలి బలాల్ సింగ్ కు కానుకగా ఇచ్చారు. అందుకే గోండురాజులు తమ పేరు చివర సింగ్ కు బదులుగా 'షా' పెట్టుకున్నారు. సూర్జా బలాల్ సింగ్ తనయుడు ఖండియా బలాల్ షా రాజధానిని సిర్పూర్ (టి) నుంచి చంద్రాపూరుకు మార్చాడు. తొమ్మిది మంది గోండు రాజులలో చివరివాడైన నీల్ కంఠ షా ను మరాఠీలు బందీచేసి చంద్రాపూర్ ను ఆక్రమించుకున్నారు. దీంతో గోండ్వానా ప్రాంతం క్రీ.శ. 1750-1802 వరకు మరాఠీల ఆధీనంలోకి వెళ్ళింది. మరాఠీ రాజులు బ్రిటిష్ వారికి తలొగ్గి గోండ్వానాను తెల్లదొరలకు అప్పగించారు. దీంతో గోండుల పాలన అంతమై ఆంగ్లేయుల, నైజాముల పాలన ఆరంభమైంది. ఈ పాలకుల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా గిరిజనులు తిరుగుబాటు ఉద్యమాలు ఒక్కొక్కటిగా ఆరంభమైనాయి.

**రాంజీ గోండు సారథ్యంలో:**

ఆదిలాబాద్ జిల్లాలోని గోండుల్లో ధైర్యశాలిగా పేరున్న మార్సికోల్ల రాంజీగోండ్ 1838-1880 మధ్యకాలంలో నాటి జనగాం (ఆసిఫాబాద్) కేంద్రంగా చేసుకొని బ్రిటిష్ సైన్యాలను ధీటుగా ఎదుర్కొన్న తొలి గిరిజన పోరాటయోధుడు. బ్రిటిష్ సైన్యంతో ఎదురొడ్డి వీరమరణం పొందిన ఝాన్సీ లక్ష్మీబాయి, ఆ తదుపరి నానాసాహెబ్, తాంతియా తోపే, రావు సాహెబ్ లు తమ బలగాలతో విడిపోయారు. తాంతియా తోపే నర్మదానది దాటి హైదరాబాద్ సంస్థానంలోకి ప్రవేశించే ప్రయత్నంలోనే నైజాము నవాబుల వల్ల తాంతియా తోపే తమ గమ్యాన్ని మార్చుకున్నారు. తోపే అనుచరగణం - రోహిల్లా సిపాయిలు పెద్ద సంఖ్యలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్, బీదర్, పర్భనీ, ఆంధ్రప్రదేశ్ లోని ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశించారు, రోహిల్లా సిపాయిలు అజంతా, బస్మత్, లాథూర్, మఖ్తల్, నిర్మల్ ప్రాంతాలను పోరాటకేంద్రాలుగా చేసుకున్నారు. రోహిల్లాల నాయకుడిగా ప్రకటించుకున్న రంగారావు నిజాం ప్రభుత్వాన్ని, బ్రిటిష్ వాళ్లను తరిమేసేందుకు పూనుకున్నాడు. సైనిక బలగాల శిక్షణలో భాగంగా ప్రజల్ని ఉతేజితుల్ని చేసే క్రమంలో బ్రిటిష్ సైన్యానికి పట్టుబడ్డారు. యావజ్జీవ శిక్ష అనుభవిస్తూ రంగారావు అండమాన్ జైలులో 1860లో మరణించాడు. ఆ తర్వాత రోహిల్లాల తిరుగుబాటు రాంజ్ గోండ్ నాయకత్వంలో తీవ్రరూపం దాల్చింది. రోహిల్లా సిపాయిల తిరుగుబాటు ప్రధానంగా అసిఫాబాద్ నిర్మల్ కేంద్రంగా జరిగింది. అది ప్రధానంగా గోండులు, కోలాము, కోయ ల గిరిజనులుండే ప్రాంతం, రాంజీ గోండ్ సారథ్యంలో రోహిల్లా సిపాయిల తిరుగుబాటుగా మారింది.

**మర్రిచెట్టుకు ఉరి వేసి:**

బ్రిటిష్ రోహిల్లాల మధ్య తిరుగుబాటు తుది కీలక ఘట్టం 1880 మార్చి, ఏప్రిల్లో జరిగింది. బ్రిటిష్ ప్రభుత్వం గోండుల తిరుగుబాటును అణచివేసే బాధ్యతను కల్నల్ రాబర్ట్ కు అప్పజెప్పింది. బ్రిటిష్ వారి ఆకృత్యాలతో గోండు గిరిజనులు బానిస బతుకులు వెళ్ళదీశారు. తెల్లదొరల నిర్బంధాన్ని వ్యతిరేకించడం, వెట్టికి ప్రతిఫలం ఆశించడాన్ని తెల్లదొరలు సహించలేకపోయారు. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూర్, లక్సెట్టిపేట, ఉట్నూర్, జాద్ వంటి ఏజెన్సీ ప్రాంతాలు బ్రిటిష్ వారి దౌర్జన్యంతో అల్లకల్లోలంగా మారాయి. రాంజీ నాయకత్వంలో రోహిల్లాలతో పాటు 500 పైగా గోండులు పులిబెబ్బులులై విల్లంబులు, బరిసెలు, తల్వార్లు ధరించి కదనరంగానికి సిద్ధమయ్యారు. వెయ్యి మంది రోహిల్లాలు, గోండులు కలిసి నిర్మల్ సమీప కొండలను కేంద్రంగా చేసుకొని పోరాటం చేశారు. నిర్మల్ సమీప కొండలను స్థావరంగా చేసుకొని పోరాడుతున్న వారిపై నిర్మల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిజాం బలగాలు వారిపై దాడులు చేశాయి. అడవంతా తుపాకులమోతతో మారుమోగింది. సంప్రదాయక ఆయుధాలతో పోరాటానికి దిగిన ఆదివాసులు ఆధునిక ఆయుధాలు, తుపాలకులు ముందు నిలువలేకపోయారు. తెగించి పోరాడుతున్న ఆదివాసులను కాల్చిచంపారు. కడదాకా పోరాడిన రాంజీగోండు సహా 1000 మందిని పట్టుకొని నిర్మల్ నడిబొడ్డున ఉన్న 'ఊడలమర్రి' చెట్టుకు 1880 ఏప్రిల్ 9న ఉరితీశారు. ఆ మర్రిచెట్టు ఇప్పుడు "వెయ్యి ఉరిల మర్రిచెట్టు" గా ప్రసిద్ధి. అలాగే ఆ చెట్టు అమాయక అడవిబిడ్డల ఆర్తనాదాలను, బ్రిటిష్ నిరంకుశత్వాన్ని చేధించిన వైనాన్ని అణువణువునా జీర్ణించుకొని ఉంది.

## విరజవాన్ కుటుంబానికి ఆర్మూర్ లో స్థలం



**ఆర్మూర్ ఏప్రిల్ 08 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా భరతమాత ముద్దుబిడ్డ వీర జవాన్ ఎర్రం నరసయ్య మాతృమూర్తి ఎర్రం కళావతి కీ 300 గజాల స్థలం పత్రాలు ను వీర జవాన్ ఎర్రం నరసయ్య మాతృమూర్తికి ఆర్మూర్ లో స్థలం కు సంబందించిన పేపర్లను వారి మాతృమూర్తికి పివిఆర్ భవన్ లో ఇచ్చారు.ఇందిరమ్మ ఇల్లు కి 5,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి వారితో పాటు పాల్గొన్న కౌన్సిలర్లు డార్లింగ్ రమేష్ ,గంగూలీ నాయకులు చిక్కు ,జిమ్మీ రవి,గంగాధర్ డైరెక్టర్ వాసు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ
# ఉద్యోగులకు శుభవార్త

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊరటనిచ్చే ప్రకటన చేసింది. ఇప్పటివరకు ఈ బ్యాంకులో శాలరీ అకౌంట్ ఉన్న సిబ్బందికి కేవలం ప్రమాదవశాత్తు మరణిస్తేనే బీమా వర్తించేది. అయితే, సంస్థ వీసీ & ఎండీ వై. నాగిరెడ్డి ప్రత్యేక చొరవతో, ఇకపై ఉద్యోగులు సహజంగా మరణించినా రూ. 10 లక్షల బీమా అందేలా నిబంధనలను సవరించారు. 2026, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చిన ఈ నిర్ణయం వల్ల సంస్థలో పనిచేస్తున్న సుమారు 38 వేల మందికి పైగా ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థికంగా కొండంత అండ లభించనుంది.

## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు.

ఆదిలాబాద్‌లో భారీ ప్రణాళిక

ఆదిలాబాద్‌లో పౌర మరియు సైనిక అవసరాలకు ఉపయోగపడేలా పెద్ద ఎయిర్‌పోర్టు నిర్మించాలని కేంద్రం యోచిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం అక్కడ రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల భూమి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం మరో 450 ఎకరాలు కేటాయిస్తే పనులు ప్రారంభించేందుకు సిద్ధమని చెప్పారు.

ఇతర జిల్లాల్లో ప్రతిపాదనలు

అదేవిధంగా కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాల్లో కూడా ఎయిర్‌పోర్టుల నిర్మాణ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై వచ్చిన నివేదిక సానుకూలంగా ఉందని చెప్పారు.

**నిజామాబాద్ జిల్లాలో సిసిఎస్ టీం మెరుపు దాడులు...**

ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్8.

నేడు గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్చార్జ్ ఏసిపి శ్రీ మస్తాన్ అలీ గారి ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది పేకాట స్థావరాలపై మరియు పిడిఎస్ రైస్ తావరాలపై మెరుపు దాడులు నిర్వహించడం జరిగింది పూర్తి వివరాలు ఈ దిగువవిధముగా గలవు.

**పేకాట స్థావరంపై దాడులు**

నేడు ఎడపల్లి పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏఆర్పి క్యాంప్ నందు పేకాట స్థావరం పై రైడ్ చేసి ఇద్దరు పేకాట రాయుళ్ళు మరియు 4గురు మరియు 2సెల్ ఫోన్, నగదు30000/- స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం ఎడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించనైనది

# జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం విజయవంతం

**-టీకాలు వేయడం ద్వారా పాల ఉత్పత్తి, పశువుల పెరుగుదల డాక్టర్ సూచన**
**-195 పశువులకు టీకాలు**
**-8 వ దశ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్**

**సదాశివనగర్, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**
జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని బుధవారం వజ్జపల్లి గ్రామం లో నిర్వహించారు. మండలపశు వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్. సర్పంచ్ కాట్యాడ రాధా బాయ్-శ్యామ్ రావు. డైరీ ప్రెసిడెంట్ కాట్యాడ రమేష్. 8 వ దశ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ వ్యాధులు పశువుల లో వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని దీనివలన పాలు తగ్గడం పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు రావడం వలన రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 195 పశువులకు టీకాలు వేయడం జరిగింది. టీకాలు వేసిన ప్రతి పశువు వివరాలు భారత్ పశుదాం యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది అలాగే పశువుల యజమానులు



రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఓటీపీ పంపించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం తద్వారా డేటా నమోదు పారదర్శకంగా నిర్వహించబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ అహల్య. ఓఎస్ సాయి. గోపాల మిత్రులు కాశిరెడ్డి. రాజేశ్వర్. మురళి. పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జననీరాజనం మధ్య ఎస్ఐ ఆంజనేయులకు ఘన వీడ్కోలు

## గాంధారిలో చెరగని ముద్ర.. పిట్లంకు బదిలీ



**గాంధారి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలో ప్రజల మన్ననలు పొందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు బదిలీ కావడంతో మండలంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. గత రెండేళ్లకు పైగా శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన ఆయనకు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. సేవాకాలంలో ఆంజనేయులు 'ఫ్రెండ్లీ పోలీసింగ్'కు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించారు. పోలీస్ స్టేషన్‌కు రావడానికి భయపడే సామాన్యులకు ధైర్యం కల్పించి, అందుబాటులో ఉండే అధికారిగా పేరు సంపాదించారు. "ఆయన ఒక అధికారిలా కాకుండా కుటుంబ సభ్యుడిలా మాతో మాట్లాడేవారు" అంటూ స్థానికులు భావోద్వేగం వ్యక్తం చేశారు. గాంధారి ఒక మంచి అధికారిని కోల్పోతున్నా, పిట్లం ప్రజలకు ఆయన సేవలు అందడం సంతోషకరమని పేర్కొన్నారు. బదిలీ వార్త తెలిసిన వెంటనే యువత సోషల్ మీడియా వేదికగా ఆయన సేవలను కొనియాడింది. వాట్సాప్ స్టేటస్‌లు, ఫేస్‌బుక్ పోస్టులతో అభిమానాన్ని



చాటుకున్నారు .ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో శంకర్ నాయక్ (మాజీ జడ్పీటీసీ), మిత్యా నాయక్ (దుర్గం సర్పంచ్), మధు పటేల్ (తిప్పారాం సర్పంచ్), బస్సి నర్సింగ్ (మాజీ ఉప సర్పంచ్)తో పాటు పలువురు నాయకులు, యువకులు పాల్గొని శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా మండలంలోని యువజన సంఘాల నాయకులు, యువకులు, వివిధ పార్టీ ల నాయకులు ఘన సన్మానం చేశారు. సన్మానం అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ గాంధారి ప్రజల సహకారం మరువలేనిదని, విధి నిర్వహణలో అందరూ అండగా నిలిచారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో అదే నిబద్ధత కొనసాగిస్తానని పేర్కొన్నారు.

# ఇంట్లో దొంగతనం చేసిన నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**--రెండు వందల రూపాయల జరిమానా విధింపు**

**సదాశివనగర్, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బంజ సిద్ధవ్వ భర్త భూమయ్య, వయసు: 50 సం, తేదీ: 16.04.2025 నాడు ఉదయం 11.00 గంటల సమయంలో తన కూతురును చూసి రావడానికి ఇంటికి తాళం వేసి మేడ్చల్‌కు వెళ్లడం జరిగింది. తేదీ: 18.04.2025 నాడు ఉదయం 06.00 గంటల సమయంలో ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయని ఇంటి ప్రక్కన వారు ఫోన్ ద్వారా తెలుపగా, పిర్యాదుదారు వెంటనే మేడ్చల్ నుండి బయలుదేరి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నవి, లోపలికి వెళ్లి చూసేసరికి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరగా పడివేసి బీరువా తలుపులు తెరిచి ఉండి లాకర్లలో ఉన్న రూ. 10,000 నగదు, 1 తులం బంగారు ఉంగరం, 1/2 తులం బంగారు ఉంగరం మరియు వెండి వస్తువులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినారు అని ఫిర్యాదుదారు ఇట్టి విషయంలో సదాశివనగర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. పరిశోధనలో ఫిర్యాదుదారురాలి కుటుంబ సభ్యులను, కాలనీవాసులను విచారించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు. చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగా లభించిన ఆధారాలు మరియు సాంకేతిక ఆధారాల ఆధారంగా ఎంపేట రంజిత్ కుమార్, తండ్రి లింగం, వయస్సు: 24 సంవత్సరాలు, గ్రామం సదాశివనగర్ అనే వ్యక్తిని నిందితునిగా గుర్తించి అరెస్ట్ చేసి, అన్ని సాక్ష్యాధారాలతో కూడిన అభియోగ పత్రాన్ని కోర్టులో సమర్పించడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ కామారెడ్డి అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి బట్టు దీక్ష. నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ కేసులో పోలీస్ తరపున ఉన్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి రజనీ. ఈ కేసును సరైన పద్ధతిలో విచారణ చేసిన గత సదాశివనగర్ ఎస్సై శ్రీ రంజిత్. ప్రస్తుత సదాశివనగర్ ఎస్‌హెచ్ఓ శ్రీ పుష్ప రాజ్. కోర్టు లియాజనింగ్ అధికారి ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీఓ పి. రాజేష్. లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర. అభినందించడం జరిగింది.



# శివాయిపల్లి పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు



**రాజంపేట ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి)**
రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని పాఠశాలతో, ఉపాధ్యాయులతో తమకు ఉన్న అనుబంధాన్ని, మధుర అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య బాలరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రాంత్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీ, శాస్త్ర ట్రస్ట్ సభ్యురాలు శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక నిశ్చితార్థం అడ్డుకున్న అధికారులు

**రాజంపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలో మైనర్ బాలికకు నిశ్చితార్థం జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారంతో మండల తహసీల్దార్ తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. అనంతరం బాలికకు సమగ్ర కౌన్సెలింగ్ నిర్వహించి, ఆమె భవిష్యత్తు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని శిశు సంక్షేమ అధికారుల సంరక్షణకు అప్పగించారు. ఈ చర్యలో రెవెన్యూ, శిశు సంక్షేమ మరియు పోలీసు శాఖలు సమన్వయంతో పాల్గొన్నారు.

# మహిళ సమైక్య భవనానికి భూమి పూజ



**మాచారెడ్డి ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**
మాచారెడ్డి మండల కేంద్రం గజ్యానాయక్ తండా లోని బుధవారం ఎన్ఆర్ఈజిఎస్ నిధులు పది లక్షల రూపాయలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనం కు భూమి పూజ చేసిన గజ్యా నాయక్ తండా సర్పంచ్ రావుల వినోద భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ లకావత్ బిక్షపతి, ఏపీఎం, పంచాయతీ సెక్రటరీ స్వామి, వార్డు మెంబర్స్, మరియు మహిళలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల ప్రభాకర్, శ్రీధర్ రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గుర్జల్ తాండాలో హనుమాన్ మందిర నిర్మాణ పనుల పరిశీలన

### -ఆంజనేయ స్వామివారిని దర్శించిన సంత బాబా రామ్ సింగ్ మహారాజ్ - పనులపై సంతృప్తి వ్యక్తం





**గాంధారి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలం గుర్జల్ తాండాలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని బుధవారం సంత బాబా రామ్ సింగ్ మహారాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దేవాలయ నిర్మాణ పనులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఆంజనేయ స్వామి విగ్రహంపై అర తీసి, జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించిన మహారాజ్, నిర్మాణం శాస్త్రోక్తంగా సాగుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మందిర నిర్మాణ పురోగతిపై రాష్ట్ర లబాన సమాజ్ బస్సీ ప్రెసిడెంట్ థాన్ సింగ్ నాయక్ మహారాజ్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించిన మహారాజ్, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణం పద్ధతిగా కొనసాగుతుండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చద్మల్ తండాకు చెందిన పెంటయ్య నాయక్, ప్రేమ్ నాయక్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారిలో మాజీ సర్పంచ్ వెంకట్రామ్, శ్రీకాంత్ మాండు, రాము బస్సీ (యేమైకుంట), సరిచంద్, రాము బస్సీ (గుర్జల్ తాండా), ఈశ్వర్ బస్సీ, శాంతక్రావ్, గులాబ్ సింగ్ తదితరులు ఉన్నారు. అలాగే గుర్జల్ తాండాకు చెందిన భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

# కరపత్రాలను ఆవిష్కరించిన గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు

**గాంధారి, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి )**
విద్యార్థుల్లో ప్రభుత్వ విద్యపై అవగాహన పెంపొందించేందుకు గాంధారి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన అడ్మిషన్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే చేరాలని సూచించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక బృందం మండలంలోని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కోర్సులు, ప్రవేశ విధానం గురించి వివరించారు. ఈ



కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రభుత్వ విద్యపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## గాంధారి నూతన ఎస్.ఐ.గా ఎం. మహేందర్

**గాంధారి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.ఐ గా ఎం. మహేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బీర్కూర్ ఎస్.ఐ.గా పనిచేసిన ఆయన, బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన మహేందర్‌ను మండలంలోని పలువురు నాయకులు, ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఇప్పటివరకు గాంధారి ఎస్.ఐ.గా విధులు నిర్వహించిన ఆంజనేయులు పిట్లం మండలానికి బదిలీ అయ్యారు. తన హయాంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆంజనేయులును కూడా శాలువాతో సత్కరించి, ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా వీడ్కోలు పలికారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు తమకు సహకరించాలని నూతన ఎస్.ఐ. మహేందర్ ఈ సందర్భంగా కోరారు.



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రామారెడ్డి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలం కేంద్రంలోని ఈసన్న పల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ సెక్రెటరీ సత్యవతి, ఏఈఓ రాకేష్, మరియు దోమకొండ బైరు యాదవ్, గొల్ల బైరు యాదవ్, చింతల రవీందర్, జిపిఓ, ఇస్సాయిపేట్ హరీష్, ఐకెపి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు డెస్క్ బెంచ్ లు వితరణ

### -- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి






**రామారెడ్డి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని రామారెడ్డి మండలంలోని అన్నారం ఉన్నత పాఠశాలకు 50, రెడ్డి పేట ఉన్నత పాఠశాలకు 90, రెడ్డిపేట్ తాండ ఉన్నత పాఠశాలకు 50, మద్దికుంట ఉన్నత పాఠశాలకు 25 డ్యూయల్ డెస్క్ బెంచెస్ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే కి రామారెడ్డి మండల విద్యాశాఖ ఆనంద్ రావు తరఫున ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా ఆయా గ్రామాల సర్పంచులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక ఎమ్మెల్యే విద్యార్థుల భవిష్యత్తు సౌకర్యార్థం కోసం బెంచీలు డొనేట్ చేయడం సంతోషమైన విషయమని ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక న్యూట్రిషన్ మీటింగ్

### --వైద్యాధికారి డాక్టర్ సురేష్

**రామారెడ్డి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**
ప్రభుత్వశీ చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈసన్నపల్లి గ్రామం లో హెల్త్ న్యూట్రిషన్ మీటింగ్ చేపట్టటం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో డాక్టర్ సురేష్ రామారెడ్డి వైద్యుల సూచనలు, బిడ్డకు జన్మను ఇచ్చిన తల్లికి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. తల్లులు సరైన టైంలో ఆహారాన్ని అన్ని సమతుల్యం ఉండేలా చూసుకోవాలి. బిడ్డ బిడ్డకు రెండు లేదా మూడు సంవత్సరాలు గ్యాప్ ఉండేలా చూసుకోవాలి ఫ్యామిలీ ప్లానింగ్ మెథడ్స్ పాటించాలి ఎనీ మియా గురించి వివరించారు. కొంతమంది తల్లులలో మానసిక రుగ్మతలు వస్తాయి. అని వాటికి తగు చికిత్సలు ప్రభుత్వం తరఫున హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందించబడును మరియు తగు సూచనలు వైద్యుడు వివరించారు ఈ కార్యక్రమంలో ఈసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ రమేష్, ఏఎన్ఎం జ్యోతి, ఎం ఎల్ హెచ్ పి రమ్య మరియు అంగన్వాడి టీచర్, ఆశలు పాల్గొన్నారు.



# 10న ఆయుష్ మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి పట్టణం పరిధిలో ఎన్జీవోస్ కాలనీలో ఈ నెల 10న ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ దినోత్సవం వేడుకలు ఎన్జీవోస్ కాలనీలో ఆయుష్ కార్యాలయం ఆవరణలో ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హోమియోపతి, ఆయుర్వేదం, యునాని పరీక్షలు జరుపనున్నట్లు తెలిపారు. ఉదయం 6:30 గంటల నుంచి 7:30 గంటల వరకు యోగా నిర్వహణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణ ప్రజలు, 14వ వార్డ్ ప్రజలు హోమియో పతి, యునని, ఆయుర్వేద పరీక్షలకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవాన్, వైద్య అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి, ఆయుర్వేద, యునాని, యోగా డాక్టర్స్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జునేద్



బేగం, డాక్టర్ విజయ, డాక్టర్ దేవయ్య, ఫార్మసిస్ట్ కిషోర్, యోగా మాస్టర్ బాల్ లింగం పాల్గొన్నారు.

# సర్వే తక్షణమే ఆపాలని గ్రామస్తుల ఆందోళన

**-100పీట్ల రోడ్డు నిర్మాణానికి సర్వే**
**-పంట పొలాల నుంచి రోడ్డు నిర్మిస్తే మా బ్రతుకులు ఎలా**
**-సర్వే తక్షణమే ఆపాలని గ్రామస్తుల ఆందోళన**

**సదాశివనగర్, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం బొంపల్లి గ్రామంలో ఫుడ్ ప్రాసెస్ యూనిట్ కోసం ఏర్పాటుచేసిన పరిశ్రమలకు బొంపల్లి శివారు నుండి 100 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి సర్వే కోసం వచ్చిన అధికారులను సర్వే నిర్వహించవద్దని అన్నారు. మేము ఇప్పటికే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో సుమారు 600 ఎకరాలు కోల్పోయామని ఉన్న భూముల నుండి రోడ్డు నిర్మిస్తే ఎలా బతకాలని అన్నారు. కామారెడ్డి ఆర్డిఓ ను కలిసి విషయం తెలుసుకుంటామని అప్పుడు సర్వే చేయాలని రైతులు డిమాండ్ చేశారు గతంలో కూడా 49 మంది రైతుల భూములు 10 గుంటలు పోతే 20 గుంటలు పోయినట్టుగా రికార్డ్ నుంచి తొలగించారని పదేళ్లుగా గ్రామ రైతులు అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదన్నారు. రైతుల సమస్యలు పట్టించుకోవడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ఇప్పటికైనా ఆర్డీవో జిల్లా కలెక్టర్ మా బాధలు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలన్నారు భూములు పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్. చెప్పిన రైతులు వినలేదు నష్టపరిహారం విషయం ఆర్డిఓ తో మాట్లాడిన తర్వాతనే సర్వేకు



సహకరిస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం 100 పిట్ల రోడ్డు నిర్మాణానికి భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం రేటు ప్రజలతో చర్చించిన తర్వాత సర్వే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సంతోష్ కుమార్. తో పాటు సర్వేయర్ మౌనిక. బొంపల్లి జిపిఓ స్వామి. ఉన్నారు రైతులతో పాటు ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. బొంపల్లి సర్పంచ్ శ్రీనివాస్. మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్. తోపాటు 45 మంది రైతులు పాల్గొన్నారు.

# గన్నారం గ్రామంలో పశువు టీకాల కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 8**

ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో జాతీయ పశువ్యాధుల నియంత్రణ కార్యక్రమం నేషనల్ అనిమల్ డిసీజెస్ ప్రోగ్రాం లో భాగంగా గాలి కుంట వ్యాధి ( ఎఫ్ ఎం డి ) ఫుడ్ అండ్ మౌత్ బిసి నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గుండా సుజాత శ్రీ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రైతు తమ పశువుల గొర్రెలు మేకలు ఉచిత టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు పశువులకు ట్యాగింగ్ చేయించుకుని ఓటీపీ ద్వారా వివరాలు అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధికారి డాక్టర్ గంగ ప్రసాద్ భూపతిరెడ్డి పల్లె రాజేందర్ సిబ్బంది రాజు తిరుపతి బాల గంగారావు సుజాత పోశెట్టి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రెండు రోజుల్లో కొనసాగుతుందని ఇప్పటివరకే 350 పశువులకు టీకాలు



వేయించామని ఆయన అన్నారు

# హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక విడుదల

**రామారెడ్డి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రధాన కార్యక్రమం హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికను రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. రామారెడ్డి ఉప మండలం కేంద్రంగా 11. 04. 2026 శనివారం సాయంత్రం 6 గంటలకు రామాలయం ప్రాంగణంలో జరగబోతున్న ఈ సమ్మేళనంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. మండల కేంద్రంలోని పోసానిపేట, ఉప్పల్వాయి, గిద్ద, గొల్లపల్లి, రంగంపేట, ఇసన్నపల్లి, మోషంపూర్ మొదలైన గ్రామంలో ని ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ సమ్మేళనంలో పాల్గొనవాల్సిందిన విజ్ఞప్తి చేయడం జరిగింది.



# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రామారెడ్డి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**

వరి కనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, మాజీ సర్పంచ్ రంగు రవీందర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమ్ములు పశుపతి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామాల రవి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి, వార్డు సభ్యులు లింబాద్రి పిప్పిరి,బిట్ల రవి, చింతకుంట భాస్కర్, ఒద్దె రాణి రవి, ఇసైపేట్ హరీష్, రైతులు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి గురైన గ్రామ సూచిక బోర్డు పట్టించుకోని అధికారులు

**-విరిగిన గ్రామ సూచిక బోర్డు పట్టించుకోని పంచాయతీరాజ్**



**సదాశివనగర్, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ స్టేజి వద్ద గ్రామ ముఖద్వారం గా నిలవాల్సిన సూచిక బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుప్రయోగంగా మారింది. కాలక్రమేన సూచిక బోర్డు తుప్పు పట్టిపోయి క్రింద పడిపోయింది అయినా అధికారులు పట్టించుకోవడం లేదు బోర్డు పరిస్థితి దారుణంగా ఉన్న అధికారులు పట్టించుకోలేదు మరమ్మత్తులు చేపట్టలేదు. బోర్డు కు ఇరు ప్రక్కన చెత్తాచెదారం ఉండడం వల్ల బోర్డు తుప్పు పట్టింది కనీసం ఇప్పటికైనా పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి కొత్త బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఆరుగురు ఎస్ఐలకు బదిలీలు

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆరుగురు ఎస్సైలు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు బదిలీపై వెళ్లడం జరిగింది. గాంధారిలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఆంజనేయులు పిట్లం ఎస్సైగా బదిలీపై వెళ్లారు. బీర్కూర్ ఎస్సై మహేందర్ ప్రస్తుతం గాంధారి పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. జుక్కల్ ఎస్సై నవీన్ చంద్ర ను బాన్సువాడ ఎస్సైగా బదిలీ చేయడం జరిగింది. బాన్సువాడ ఎస్సై మురళి నీ బీర్కూర్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేయడం జరిగింది. అదేవిధంగా పిట్లం ఎస్సై వెంకట్రావు ను బాన్సువాడ పోలీస్ స్టేషన్కు బదిలీ చేయడం జరిగింది.

# శ్రీ సత్య జ్యోతి వాల్మీకి సమాజ్ ఆధ్వర్యంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందజేస్తున. బల్జి సింగ్. బల్దియ కార్మికుడు..







ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 8..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మున్సిపల్ బల్దియాలో పనిచేసే కార్మికుడు ఎండాకాలం వచ్చిందంటే శ్రీ సత్య జ్యోతి వాల్మీకి సమాజ్ తరఫున ఆయన ప్రతి సంవత్సరం ప్రజలకు చల్లని నీరు త్రాగించి వారి యొక్క దాహాన్ని తీరుస్తున్నాడు సమాజంలో ఇలాంటి మంచి పనులు చేయడానికి ఒక్కరు ఉంటే చాలు బస్సులలో ప్రయాణించే వారికి కూడా అన్న కొన్ని నీళ్లు ఇవ్వు అంటే గ్లాస్ తో తీసుకెళ్లి ఇవ్వడం ఆయన ధర్మం హిందూ ధర్మాన్ని పాటిస్తూ వాల్మీకి సమాజ్ తరఫున ఆయనకు వచ్చే కొద్ది జీతంతో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఆయన తన వృత్తి ధర్మాన్ని నమ్ముకొని కొన్ని సంవత్సరాలు నుంచి ప్రజలకు సేవ చేస్తున్నారు ఎండాకాలం వచ్చిందంటే ప్రజలకు చల్లటి నీరును తాగించడం వారి యొక్క ఆశీర్వాదం నాకు ఇవ్వాలని నా భార్య పిల్లలు మేము బాగుండాలని వారి ఆశీర్వాదం ఇవ్వాలని ఆ భగవంతుని సాక్షిగా ఆయన ప్రజలకు చల్లని నీళ్లు తాగిస్తున్నారు. ఈయనకు ఏ ఒక్క వ్యక్తి సపోర్ట్ చేయడం లేదు లక్షలజీతాలు ఉన్నవారు కూడా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రారు కానీ బల్జి సింగ్ మాత్రం తన వంతు ఎండాకాలం వరకు చల్లని నీరు తాగించాలని ఆలోచన బల్జి సింగ్ కీ వచ్చింది ఈ రోజులలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టని వారున్నారు అందులో బలిజి సింగ్ లాంటి మంచి వ్యక్తి ఎవరో ఒకరు ఎక్కడో ఒక చోట ఉండే ఉంటారు ఆయనకు వచ్చే కొద్ది జీతంతో ప్రజలకు చల్లటి నీరును మరియు స్టూడెంట్స్ కి నీళ్లు తాగిన ప్రతి ఒక్కరు ఆశీర్వదిస్తే పైన ఉన్న భగవంతుడు నాకు నా పిల్లలకు మంచి జరుగుతుందని ఒక ఆలోచనతో చల్లటి నీటి కార్యక్రమాన్ని ప్రారంభించారు మే మాసం అయ్యేంతవరకు ఈ యొక్క చల్లటి నీటి కార్యక్రమం కంటిన్యూ చేస్తానని ప్రజల దాహం తీరుస్తానని ఆయన మనస్ఫూర్తిగా చెప్తున్నారు ఇటువంటి వారు నోటితో కోటికో ఒక్కరు ఉంటారు

# ఘనంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం





ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 8..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ పరిధిలోని అందాపూర్ గ్రామంలో సనాతన హిందూ బంధువుల ఆధ్వర్యంలో భక్తి భావంతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి అందాపూర్, ఉప్పల్ మండలం, ఎర్రాజుపల్లి, రాజీవ్ నగర్ తండా, సంగం, మినార్పల్లి, భవానిపేట్ తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శ్రీ బాలయోగ పిట్ల కృష్ణ మహారాజు గారు (మల్లారం) పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించారు. విశిష్ట అతిథిగా శ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ గారు (గుడిమెట్) హాజరై భక్తి మార్గం గొప్పతనాన్ని వివరించారు.
కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, వార్డు సభ్యులు, సనాతన హిందూ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు, పూజలు నిర్వహించారు.
భక్తులంతా ఏకమై హనుమాన్ చాలీసా పారాయణం..

## చంటి బిడ్డతో మహిళ వ్యాపారం కంటతడి పెట్టించే దృశ్యం..

ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్ 8..

బోధన్ డివిజన్ లో రుద్రూర్ బస్టాండ్ ప్రాంతంలో ఎండల తీవ్రత తాళలేక ఒక మహిళ చంటి బిడ్డతో అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ ట్రాన్స్ఫర్ గద్దె కింద నీడ పొందుతూ వ్యాపారం చేస్తుంది ఎండ తీరు పెరుగుతున్నప్పటికీ పుట్టకూటికోసం కోటి విద్యలు అన్నట్లు కష్టం తప్పట్లేదు తల్లికి బోధన్ డివిజన్ ప్రాంతంలోని రుద్రూర్ బస్టాండ్ ఆవరణలో ట్రాన్స్ఫర్ గద్దె కింద. చంటి బిడ్డతో తన వ్యాపారాన్ని కొనసాగిస్తుంది హైదరాబాద్ నుంచి డ్రమ్ములను అమ్ముకోవడానికి వచ్చిన మహిళ రుద్రూర్ మండలంలో చంటి బిడ్డతో వీధి వ్యాపారాన్ని కొనసాగిస్తుంది కుదురు బస్టాండ్ ఆవరణలో నీడ వసతి లేకపోవడంతో పుట్టకూటికోసం ప్రమాదకరమని తెలిసిన కూడా ట్రాన్స్ఫారం గద్దె కింద చంటి బిడ్డతో తన వ్యాపారిని కొనసాగిస్తుంది అక్కడ డ్రమ్ములు కొనడానికి వచ్చిన మహిళలు ఆ మహిళ చంటి బిడ్డను చూసి అందరూ సానుభూతి చూపించారు




## మాల్తుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలో అగ్నిప్రమాదం.



నాగిరెడ్డిపేట్, ఏప్రిల్8 (ప్రజాజ్యోతి);

నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలోని నర్సరీ సమీపంలో బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింధి . నర్సరీ సమీపంలోని టేకు చెట్లలో చెలరేగిన మంటల వల్ల కొన్ని చెట్లు కాలిపోయినట్టు తెలిసింది. క్షేత్రంలో పనిచేసే సిబ్బంది ఎల్లారెడ్డి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దింతో అగ్నిమాపక సిబ్బంది విత్తనోత్పత్తి క్షేత్రానికి చేరుకొని యంత్రం సహాయంతో మంటలను ఆర్పివేశారు.

## మానాల దంపతుల ప్రత్యేక పూజలు



మెండోరా: ఏప్రిల్/08 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానాల మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, తమ పూర్వికుల గ్రామమైన మెండోరాలోని ఈ ఆలయాన్ని సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోత్తింటి ముత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గుండోజి రవి, బాల్కొండ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, అరవింద్, మహేందర్, సాయిరాం, గంగారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మారంగా మురికి కాలువల క్లీనింగ్. చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి...

ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 8..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఒకటో వార్డులో మున్సిపల్ చైర్మన్ తూము పద్మశారత్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ యాదవ్ కృష్ణ వార్డు కౌన్సిలర్ లక్ష్మి రామ్మూర్తి ఆధ్వర్యంలో పరిశుద్ధ పనులను ముమ్మారంగా నిర్వహించారు. మినీ జెసిపి సహాయంతో వార్డులోని పేరుకుపోయిన పూడికను తొలగించే ప్రక్రియను చేపట్టిన అధికారులు పనులు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాన్ని కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో. మునిసిపల్ ఏఈ శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ ఇంద్ర కిరణ్. యువజన అధ్యక్షులు తలారి నవీన్ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

